# ప్రజలు చల్లగా ఉండాలని గంగమ్మను కోరుకున్నా : ఆరణి



గంగమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఆరణి శ్రీనివాసులు దంపతులు

తిరుపతి కార్పొరేషన్, మే 15 ప్రభాతవార్త : తిరుపతి ప్రజలు చల్లగా ఉండాలని గంగమ్మ తల్లిని కోరుకున్నట్లు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణిశ్రీనివాసులు తెలిపారు. గంగమ్మ తల్లి దీవెనెలను ప్రతి ఒక్కరిపైనా మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఆరణి శ్రీనివాసులు తన జన్మదినం సందర్భంగా తిరుపతి ప్రజలు కొంగుబంగారమైన గంగమ్మ తల్లిని సతీసమేతంగాఆరణి శ్రీనివాసులు బుధవారం ఉదయం దర్శించు కున్నారు. ఆలయ పూజారి ఆరణి దంపతుల పేరిట అర్చన చేసి దీవెనలు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కారణంగా జాతర ఆలస్యమైనా ప్రజలుభక్తి శ్రద్ధలతో జరుపుకుంటుం డటం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తిరుపతి మహర్దశ మారాలని గంగమ్మను కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ఆరణి శ్రీనివాసులు దర్శించుకున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు మధ్యాహ్నం ఆరణి శ్రీనివాసులు ఇంటికి చేరి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు భారీ కేకులు తెచ్చి ఆయన చేత కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# గెలుపుపై ఎవరి లెక్కలు వారివే...!

**- స్ట్రాంగ్ రూమ్‌లో ఓటరు తీర్పు భద్రంగా వుండటంతో టెన్షన్‌లో అభ్యర్థులు - పోలింగ్ శాతం పెరగడంతో ఇరు పార్టీల్లోను గుబులు**
**- విజయం మాదంటే మాదే! అంటూ ఇరు పార్టీల అభ్యరుల్లో ధీమా**



చిత్తూరు, మే 15 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసి ఓటర్ల నిర్ణయం స్ట్రాంగ్ రూమ్‌కు చేరడంతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రస్తుతం సర్వత్రా చర్చ ప్రారంభమైంది. పార్లమెంటు,అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోలింగ్ తీరును బేరిజు వేసుకొని ఎవరికి వారే గెలుపు ఓటములపై ఎవరికి వారు లెక్కలు వేసుకుంటు న్నారు. మరోవైపు పోలింగ్ ముగిసి ఓటరు తీర్పు స్ట్రాంగ్ రూమ్‌లు భద్రంగా వుండటంతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతుంది. ఓటర్లు నిర్ణయించిన వెల్లడించిన తీర్పు తమకు అనుకూలంగా వుంటుందా! ప్రతికూలంగా వుంటుందా! అని సతమతమ వుతున్నారు. జిల్లాలో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడానికి దేశవ్యాప్తంగా మరో మూడువిడతలు ఎన్నికలు జరుగాల్సి వుంది. జూన్ 1వన దేశ వ్యాప్తంగా చివరి దశ ఎన్నికల పోలింగ్ ముగియనుండటంతో అదే రోజు సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెల్లడి కానున్నాయి. ఎలక్షన్ కమీషన్ షెడ్యూల్ మేరకు జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటించనున్నారు. అయితే ఇక్కడ ఎన్నికల పోలింగ్ పూర్తయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వెల్లడికావడానికి మరో 22 రోజుల సమయం పట్టనుండటంతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి మద్దతు దారులు, ఓటర్లు ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయంపై ప్రస్తు తం దృష్టి కేంద్రీకరించడంతో ఎక్కడ చూసిన ఇదే చర్చ జరుగుతుంది. జిల్లాలో ఈ సారి ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 82.65 శాతం ఓట్ల మేరకు పోలింగ్ అయ్యాయి. గత ఎన్నికలకంటే ఈ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓట్లు పోల్ కావ డంతో ఎక్కువగా పోల్ అయిన ఓట్లు ఎవరికి అనుకూలంగా పడి వుంటాయనే చర్చ ప్రధానంగా సాగుతుంది. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులు తక్కువ శాతం ఓటింగ్‌లోపాల్గొన్నారని, ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వుండటంతో వీరందరు పోలింగ్‌లో పాల్గొనడంతో ఓటింగ్ శాతం పెరిగిందని ప్రతిపక్ష పార్టీల నాయకులు, వారి మద్దతుదారులు చర్చించు కొంటున్నారు. అలాగే ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతతో దేశ విదేశాల నుండి, ఇతరరాష్ట్రాల నుండి, ఇతర జిల్లాల నుండి ఇక్కడ నివాసం వున్న ఓటర్లు పెద్ద ఎత్తులో తరలి వచ్చి పోలింగ్‌లో పాల్గొనడంతో పెరిగిన ఓటింగ్ శాతం తెలుగుదేశంకు అనుకూలంగా వుంటుందని చర్చించు కుంటున్నారు. అలాగే తమ పార్టీ అధినేత ఎన్నికల హామీలో భాగంగాఅధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ అమలు చేస్తామని పేర్కొనడంతోమహిళలు,వృద్ధులు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి బారులు తీరి నిలబడ్డారని తెలుగుదేశం వర్గాల్లో చర్చ నడుస్తోంది. అలాగే తమ పార్టీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై నిజాలు చెప్పడంతో తమ ఆధీనంలో వున్న భూమిని ప్రభుత్వం తీసుకుంటుందని ఎక్కువ మంది రైతులు ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లలో నిలబడ్డారని తెలుగుదేశం నాయకులు, వారి మద్దతుదారులు చర్చించు కొంటున్నారు. మరోవైపు అధికార వైకాపా నాయకులు, వారి మద్దతుదారులు వైకాపా ప్రభుత్వం ఓడిపోతే పెన్షన్లు తీసుకోవడం కష్టం అవుతుందని, ప్రస్తుతం ఇంటికి వచ్చి వాలంటీర్లు ఇస్తున్న పెన్షన్‌ను ప్రతిపక్షం బ్యాంకుల ద్వారా ఇచ్చేలా వృద్ధులు పడిగాపులు కాసేలా చేసిందని మరోసారి సిఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించాలని కసితో వృద్ధులు వచ్చిపోలింగ్‌లో పాల్గొన్నారని చర్చించుకుంటున్నారు. అలాగే మహిళలు సైతం తమకు ప్రస్తుతం వస్తున్న సంక్షేమం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎక్కువ ఆగిపోతుందో అని ఆందోళన చెంది రాత్రి 8 గంటలైనా క్యూలైన్లలో నిలబడి ప్రభుత్వంకుమద్దతుగా ఓటు వేసి వెళ్ళారని అధికార వైకాపా నాయకులు, వారి మద్దతుదారులు చర్చించుకొంటున్నారు. క్షేత్ర స్థాయిలో పోలింగ్‌పై ఎలాంటి చర్చ జరిగినప్పటికీ జూన్ 4వ తేదీ వెల్లడి అయ్యే ఫలితాల్లో ఓటర్లు ఎవరికి మద్దతు ఇచ్చి పోలింగ్ శాతం పెంచారనే విషయం తేటతెల్లం కానుంది.

# స్ట్రాంగ్ రూమ్‌లో ఇవిఎంలకు పటిష్ట బందోబస్తు

**- జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు**
**- స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో అప్రమత్తంగా విధులు - ఎస్పీ మణికంఠ చందోలు**



చిత్తూరు, మే 15 ప్రభాతవార్త: ఎన్నికల పోలింగ్ పూర్తయిన అనంతరం స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ఇవిఎంలకు పటిష్ట బందో బస్తు కల్పించాలని ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్వీసెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌ను, కళాశాల పరిసరాలను బుధవారం ఎస్పీ మణికంఠ చందోలు జిల్లా అధికారులతో కలిసి పరిశీలిం చారు. అనంతరంఎస్పీ మణికంఠ చందోలు అక్కడ విధులు నిర్వ హిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నిరంతరం అప్రమత్తంగా వుండాలని, ఎలాంటి చిన్న అవాంఛనీయ సంఘటనకు అస్కారం లేకుండా పటిష్ట భద్రత కల్పించాలన్నారు. పటిష్ట భద్రత నడుమ ఇవిఎంలకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్క అధికారి, సిబ్బంది అప్ర మత్తంగా వుండాలన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు 144 సెక్షన్‌అమలులో వుంటుందని, జిల్లాలో ఎవరైనా హింసాత్మక సంఘట నలకు పాల్పడి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసు కొంటామని హెచ్చరించారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో వుండటంతో ఎక్కడా ఐదుమందికి మించి గుంపులుగుంపులుగా వుండకూడదన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడ సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించకూడద న్నారు. ఎవరైనా దీనిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో వుంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లా, చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఏఆర్ డిఎస్పీ మహబూబ్ భాషా, పూతలపట్టు ఇన్స్‌పెక్టర్ సుదర్శనప్రసాద్, ఆర్ఐ నీలకంఠేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తమోడిన రహదారులు...!

**రెండు వేర్వేరు ప్రమాదాలలో నలుగురు మృతి -6 మందికి తీవ్ర గాయాలు**

(ప్రభాతవార్త - బంగారుపాళ్యం,చిత్తూరు)



మొగిలి ఘాట్ వద్ద జరిగిన ప్రమాదం

చిత్తూరు పరిసరాలలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమా దాలలో నలుగురు మృతి చెందగా,మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా వున్నాయి. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి మొగిలి గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఆరు మంది తీవ్రంగా గాయపడ్డారు. ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి లారీ ఢీకొంది. ఆ లారీనిమరోలారీ ఢీకొనడంతో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరుమృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయ పడ్డారు. అలాగే లారీ డ్రైవర్లు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. వివరాలిలా వున్నాయి. మండలంలోని కీరమందకు చెందిన గ్రామస్తులు సదుం మండలం కొర్లగుంటపల్లి గ్రామం నుండి ట్రాక్టర్‌లో వరి గడ్డిని లోడ్ చేసుకొని కీరమందకు బయలుదేరారు. మొగిలి వద్ద వస్తున్న ట్రాక్టర్‌ను వెనుక వైపు నుండి కట్టెల లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొంది. అలాగే అట్ట పెట్టెల లోడ్‌తో వస్తున్న మరో లారీ కట్టెల లోడ్డు లారీ వెనుక వైపున ఢీకొంది. ఈ వాహనాలు ఒకే సారి ఢీకొనడం జరిగింది. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న కీరమందకు చెందిన రాజా(39), వేణు(55) అక్కడికక్కడే మృతి చెందారు. అదే గ్రామంకు చెందిన నాగభూషణం(29), రాజయ్య (50), జయచంద్ర(70), చాకలి బాబు(35), లారీడ్రైవర్‌రామారావు(35), మరో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయ పడ్డారు. ఇందులో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ రాజా మృతి చెందగా, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు వేణు మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే బంగారుపాళ్యం ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య ఘటనా స్థలం చేరుకొని పలమనేరు డిఎస్పీ రఘువీర్‌కు సమాచారం అందించారు. ప్రమాదస్థలంలో రహదారికి అడ్డంగా వున్న కొయ్యల లొడ్డు లారీని జెసిబి ద్వారారోడ్డు పక్కకు తరలించారు. డిఎస్పీ రఘువీర్ పర్యవేక్షణలో సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

**- ద్విచక్రవాహనం ఈచర్‌ను ఢీకొని ఇద్దరు దుర్మరణం**



ఈచర్ వాహనం ఢీకొనడంతో మృతి చెందిన ఇద్దరు

చిత్తూరు రూరల్ మండల పరిధిలోని చిత్తూరు-తిరుత్తణి రహదారి బుధ వారం రక్తం కక్కింది. చిత్తూరు రూరల్ మండలం తాళంబేడు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దర్మరణం పాలయ్యారు. వివరాలిలా వున్నాయి. గంగాధరనెల్లూరు మండలం ఆవుల కొండకు చెందిన అగ్గర్‌ఆలీ(19), గాజీఅబ్బాస్ (20) లు ద్విచక్రవాహనంపై చిత్తూరు నుండి ఎన్ఆర్ పేట వైపుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో తమముందు వేగంగా వెళ్తున్న ఒక టాటా ఎసి వాహనంను ద్విచక్ర వాహనం ఓవర్ టేక్ చేసింది. ఈ సమయంలో ఎదురుగా వేగంగా వుస్తున్న ఈచర్ వాహనం ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఆగ్గర్ఆలీ, గాజీ అబ్బాస్‌లను ఢీకొ నడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడి కక్కడే మృతి చెందారు. తాళంబేడు క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన సమా చారం తెలియడంతో ఎన్ఆర్ పేట ఎస్ఐ సుబ్బమ్మ హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎన్ఆర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్విమ్స్‌నుంచి పులివర్తి నాని డిశ్చార్జి

**-గన్‌మెన్ ధరణికి పరామర్శ - సెక్యూరిటీ లేకుంటే నేను బ్రతికుండేవాడ్ని కాదు**
**-ఓటమి భయంతోనే ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల అరాచకం**

తిరుపతిరూరల్, మే 15 ప్రభాతవార్త: తిరుపతి మహిళా యూనివర్సిటీలో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్స్ పరిశీలనకు వెళ్ళిన చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై మంగళ వారం వైసిపి నాయకులు దాడికి ప్రయత్నించిన విషయం తెల్సిందే. వైసిపి నాయకుల దాడిలో పులివర్తి నానితో పాటు గన్‌మెన్ ధరణి, కారు ధ్వంసమైన విషయం తెల్సిందే. అస్వస్థకుగురై గాయపడిన నానికి స్విమ్స్ ఆసుపత్రిలో వైద్యం అందించిన విషయంతెల్సిందే. పులివర్తినానిపై దాడిని మాజీ మంత్రి అమర నాథరెడ్డి ఖండించి, బుధవారం స్విమ్స్ హాస్పిటల్‌లో నాని పరామర్శించారు. ఆరోగ్యం కుదుటపడటంతో హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయిన నాని, గాయపడిన గన్‌మెన్ ఇంటికెళ్ళి పరామర్శించారు. గన్‌మెన్ ఆరోగ్య వివరాలు తెలుసుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాని ఇంటికి వచ్చిన విషయం తెలియగానే పెద్దఎత్తున టిడిపి శ్రేణులు రఘునాథరిసార్ట్స్ చేరుకుని పరామర్శించారు.

నేను క్షేమంగానే ఉన్నాను....కంగారు పడాల్సిన అవసరం లేదని టిడిపి శ్రేణులకు సూచించారు. ఓటమి భయంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబానికి నిద్రపట్టడం లేదన్నారు. నన్ను అడ్డు తొలగించుకుని మళ్లీ ఎన్నికలు జరిపెందుకు నాపై దాడి చేసారని పేర్కొన్నారు. గన్‌మెన్ ధరణి, ప్రవేట్ సెక్యూరిటీ లేకుండా నేను బ్రతికుండేవాడ్నె కాదు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంతమంది ప్రేమానురాగాలు సంపాదించుకుకోవడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. నేను గెలవబోతున్నానని, చంద్రగిరి నియోజక వర్గంలో ప్రశాంత వాతావణం నెలకొల్పుతానని హామీ ఇచ్చారు.



అంగరక్షకుడికి పులివర్తి కుటుంబం పరామర్శ

**అంగరక్షకుడికి పులివర్తి కుటుంబం పరామర్శ**

టిడిపి చంద్రగిరి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తినాని, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్, డాక్టర్ పులివర్తి త్రిష్యా రెడ్డి కుటుంబం బుధవారం వ్యక్తిగతంగా చంద్రగి రిలోని తన అంగరక్షకుడు ధరణి నివాసానికి చేరుకుని పరామర్శించారు. తిరుపతి స్విమ్స్ నుండి డిశార్జ్ అయిన ఆయన నేరుగా చంద్రగిరి పాతపేటలోని ధరణి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీకుంటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తిరుపతిలో నాపై జరిగిన హత్యాయత్నం దుర్ఘటనలో తమ ప్రాణాలకు తెగించి నన్ను రక్షించేందుకు ధరణి చేసిన సాహసం అభినందనీయమన్నారు. ఈ క్రమంలో తీవ్రగాయాలతో ఇబ్బంది పడుతున్న ధరణి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. తన అంగరక్షకుల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ వారి రక్షణ కారణంగానే తాను ప్రాణాలతో వున్నట్లు వెళ్ళడించారు. చంద్రగిరిలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీ సులు తమవంతు కృషి చేయాలని కోరారు. కూచివారిపల్లిలో గ్రామస్థులపై దాడులకు పాల్పడిన వైసిపి మూకలు తిరుపతిలో తనపై హత్యాయత్నానికి బరితెగించడంపై ఇప్పటికే ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. దాదాపు 30 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రధాన నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ వినాయక స్వామి ఉత్సవం ఊరేగింపు



శ్రీ వినాయకస్వామి ఉత్సవం ఊరేగింపు దృశ్యం

కుప్పంరూరల్, మే 15 ప్రభాతవార్త : జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ అమ్మవారి జాతర లాంఛనంగా ప్రారంభమైంది. అమ్మవారి జాతరలో భాగంగా బుధవారం రాత్రి సంప్రదాయ రీతిలో శ్రీ వినాయకస్వామి ఉత్సవాన్ని పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారికి ఈసందర్భంగా టెంకాయలు కొట్టి పూజలు జరిపారు. కార్యక్రమాల్లో ఆలయ మాజీ ఛైర్మన్ కెఎ మంజునాథ్ కుమార్, పూజారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కాగా నేటినుంచి ఈనెల 19వతేది వరకు శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అమ్మవారిని వివిధ వాహనాల్లో ఊరేగించనున్నారు. 20న శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అగ్నిగుండ ప్రవేశం, పుష్పపల్లకి, బాణ వేడుకలు, 21న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 22న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి విశ్వరూప దర్శనం భక్తులకు కల్పిస్తారు.

# నూనె తగ్గింది... బియ్యం ధర పెరిగింది!

**-అనూహ్యంగా పెరుగుతున్న బియ్యం ధరలు -సామాన్యుడి పరిస్థితి అగమ్యగోచరం**



శ్రీకాళహస్తి,మే 15 ప్రభాతవార్త:తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు ధాన్యాగారాలు. ఇక్కడ చెరువులు, తెలుగుగంగ కాలువ కింద వ్యవసాయం సాగిస్తున్నారు. ఇక్కడ పండించే వరి పంట పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఇక్కడ పండించే ఎడిటి 36 బుడ్డొడ్లకు దేశ నలు మూలల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. గత నెల రోజులుగా వంట నూనెల ధరలు క్రమంగా తగ్గుతుండగా బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి.ఊహాతీతంగా పెరుగుతున్న ధరలతో సామాన్యుడు బెంబేలెత్తు తున్నారు. 25కిలోల బస్తాకు రూ.వెయ్యి పెరగటంతో ధరల దరువుతో తల్లడిల్లుతున్నారు.

**బియ్యం ధరలకు రెక్కలు:**

మార్కెట్‌లో బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వ అనా లోచిత విధానాలు వ్యాపా రులకు వరంగా మారింది. ప్రభుత్వం తమ ఆదా యాల కోసం మార్గాలను అన్వేషించుకుంటూ కొత్త విధానాలను రూపొంది స్తుండగా వ్యాపారులు దీన్ని ఆసరా చేసుకొని ధరల దరువును సాగిస్తున్నారు. ప్రభుత్వం 25కిలోల బ్రాండెడ్ రకాలపై జియస్‌టిని విధించింది. ఈ పన్ను చెల్లింపు నుంచి తప్పించుకొనుటకు వ్యాపారులు 25కిలోల లోపల ప్యాకింగ్‌లనే రద్దు చేసింది. ప్రతి బస్తా 26కిలోలు చేసింది. అంతేకాకుండా అంతకు ముందు అందిస్తున్న ధరలను మదింపు చేసి ధరలను నిర్ణయించారు .జిఎస్‌టి ప్రతిపాదన రాక ముందు బియ్యం వ్యాపారులు పేరుకు పాతిక కిలోలు.అయితే అందించేది 24కిలోలే.దానికి 25కిలోల ధరలను వసూలు చేసుకునే వారు. అమాయకులైన ప్రజల నెత్తిన ధరలు పిడుగులు కురిపిస్తున్నారు.నేడు బ్రాండెడ్ రకంగా ఉన్న లలిత పాతికకిలోలపాకెట్ రూ.1400లుగా ఉండగా ప్రస్తుతం 26కిలోల బస్తాను ఒక్క సారిగా రూ.1650 లకు పెంచారు. ఇదేమి చోద్యమంటే వర్షాలతో పంటలు నష్టపోయారనిచెబుతున్నారు.ఇలాగే పలురకాల బియ్యంలు ధరలు పెంచుకుంటు న్నారు. ఇక బాస్మతి బియ్యం కిలో రూ.150కి పెరిగింది. లలిత బ్రాండ్ బియ్యాలు సుమారు ఐదారు రకాలున్నాయి.అన్నీ వ్యాపారులు పెంచుకుంటూ పోతున్నారు. గత వారం మార్కెట్‌లో బ్రబాండెడ్ రకాలను కొనుగోలు చేసిన వారు ప్రస్తుతం మార్కెట్లో ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు.

**స్థానిక రకాల ధరలకు రెక్కలు:**

ఈ ప్రాంతాల్లో ఎడిటి 36, 1010,సోనా మసూరి 5204 రకాలు విస్తారంగా పండిస్తారు.ఇందులో రబీ సీజన్‌లో విస్తారంగా 32వేల ఎకరాల్లో వరి పంటను పండిస్తారు. ఇందులో ప్రధానంగా ఎడిటి 36 బుడ్డొడ్లు పండిస్తారు.వీటిని ఇటు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడులో ఇడ్లీ తయారికి ఉపయోగిస్తారు. ఈ బియ్యం బాగా ప్రసిద్ధి చెందింది. నెల క్రితం వరకు కిలో రూ.32 లకు విక్రయించే బియ్యం నేడు కిలో టోకు గా రూ.38లకు విక్రయిస్తుండగా రిటైల్‌గా రూ.40కు పెరిగింది. అయితే ఈ ధరలు మరో మూడు నాలుగు రూపాయలు పెరుగుతుందని వ్యాపారులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో తమిళనాడు నుంచి దిగుమతి కూడా చేసుకుంటున్నారు.ఇక బ్రాండెడ్ బియ్యాల ముసుగులో సూళురుపేట మిల్లర్లు రేషన్‌బియ్యాన్ని బాగా పాలిష్ చేసి అసరమైన బ్రాండలను లేబుల్స్ తయారు చేసి సామాన్యులను దోచుకుంటున్నారు. పరిశీలించే దిక్కులేదు.పట్టించుకునే పాలకుల్లేరు. సామాన్యుని రోదన ఎవ్వరికి పట్టడం లేదు.మరి ఇదే పరిస్థితి కొనసాగితే సామాన్యుని బతుకు భారమే కదా?!

# జడ్పీ పిఎఫ్ వడ్డీ సత్వరం జమ

## - జడ్పీ సిఇఓ గ్లోరియాకు యుటిఎఫ్ నాయకులు విజ్ఞప్తి

చిత్తూరు, మే 15 ప్రభాతవార్త:

జడ్పీ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాతారులకు గత 3 సంవత్సరాలుగా చేయాల్సిన వడ్డీ మొత్తంను సత్వరం జమ చేయాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ జడ్పీ సిఇఓ గ్లోరియాను కలిసి విన్నవించారు. రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా నాయకులుఎం.సోమశేఖర్‌నాయుడు, మణిగండన్‌లు కలిసి బుధవారం జడ్పీ సిఇఓ గ్లోరియాను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ జడ్పీ సిఇఓ గ్లోరియాతో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు జడ్పీ పిఎఫ్‌కు సంబంధించి 2019-2020 నుండి నేటి వరకు ఎవరి ఖాతాలో ఎంత సొమ్ము వున్నది! ఏ ఏ సంవత్సరంలో ఎంత వడ్డీ జమచేశారనే విషయాలు తెలియక సతమ



తమవుతున్నారన్నారు. ఈ విషయంపై ఎప్పుడు ప్రశ్నించినా వెబ్‌సైట్ పని చేయడం లేదని చెప్తున్నారని,దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ కమీషనర్ మూడు ఆర్థిక సంవత్సరాలకు వడ్డీనిమంజూరు చేయడానికి తగుచర్యలుతీసుకోవాలని కోరారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2019 నుండి నేటి వరకు బూస్టర్ స్కీమ్ కింద వడ్డీ జమచేసి ఎవరి ఖాతాలో ఎంతనగదు నిల్వవుందో వివరాలు సమ గ్రంగా తెలియజేయాలని కోరారు.సిఇఓ గ్లోరియా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపా ధ్యాయుల సమగ్ర వివరాలను తెప్పించడానికి గూగుల్ ఫార్మ్ ద్వారా సమాచారం డిడిఓల నుండి తెప్పించడానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. త్వరలోనే చర్యలు తీసుకొంటామన్నారు. అలాగే డిఇఓ కార్యాలయంలో వీరు డిఇఎ ఎం.దేవరాజును కలిసి టెన్త్ మూల్యంకనం సొమ్మును ఉపాధ్యా యులకు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలోయుటిఎఫ్ నాయకులుడి.ఏకాంబరం, ఎం.పార్థ సారధి తదితరులు పాల్గొన్నారు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## యాళివాహనంపై దేవదేవుడు

చౌడేపల్లి, మే 15 ప్రభాతవార్త



అభీష్టధ మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధ వారం దేవదేవుడు యాళివాహనంపై ఊరేగాడు. ఆలయ ప్రధా నార్చకుడురాజశేఖర్ దీక్షితులు ఆధ్వ ర్యంలో స్వామివారికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. వాహనసేవకు పట్టణానికిచెందిన అశోక్, సుదర్శన్‌లు ఉభయదా రులుగా వ్యవహ రించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## క్రీడలతో శారీరక..మానసిక ప్రశాంతత సాధ్యం

- పిఇఎస్ వైద్య కళాశాల డీన్ డా॥ కృష్ణారావు

కుప్పం, మే 15 ప్రభాతవార్త



క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత సాధ్యమని పిఇఎస్ వైద్యకళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు తెలిపారు. బుధవారం పిఇఎస్ వైద్య కళాశాలలోవార్షికవాలీ బాల్‌ప్రీమి యర్‌లీగ్2024 (విపిఎల్) నుఆయన ప్రారం భించారు. ఈసందర్భంగా డా॥ కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య స్నేహభావక వాతావరణం,ఐక్యతా భావం తీసుకువచ్చేందుకు ఏటా వైద్య కళాశాలలో ఈ డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలి పారు.విద్యార్థులు క్రీడల పట్ల చొరవ చూపాలన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కాగా ఈనెల 24వతేది వరకు ఈ వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు జరుగుతాయన్నారు. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయన్నారు. ప్రతిజట్టులో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారన్నారు.ఈ టోర్నీని డా॥శశిభూషణ్, డా॥ కళ్యాణ్, డా॥ ఆదిత్యలతో కూడ ిన బృందం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమాల్లో మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అపరిశుభ్ర వాతావరణంలో మంచి నీటి పంపు

పాకాల, మే 15, ప్రభాతవార్త



పాకాల మండలం దామలచెరువు గ్రామం, స్థానిక మౌలాలిపేటలో వంక మిట్టలో ఉన్న చేతి బోరు పంపు అపరిశుభ్ర వాతావరణంలో గొర్రెల వ్యర్థాలు, చెత్త చెదారంతో నిండి ఉంది. స్థానికుల కథనం మేరకు గత రెండు వారాల నుంచి మౌలాలిపేటకు నీటిని అందిస్తున్న బోరు మోటర్ చెడిపోవడంతో స్థానికులు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు పంచాయితీ సిబ్బంది బోరు మోటర్ బాగు చేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గత రెండు వారాల నుంచి స్థానికంగా ఉన్న మంచి నీటి బోరు పంపు ద్వారా తాగడానికి, నిత్య కృత్యాలకు ఈ చేతిబోరు పంపు వాడవల్సి వచ్చిందని, కానీ ఇది అపరి శుభ్రమైన వాతావరణంలో ఉండడం ప్రజలు ఈ నీటిని త్రాగడానికి వాడటం వలన తీవ్రమైన అనారోగ్యసమస్యలకు గురవుతున్నారు. కావున పంచాయితీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బోరుచుట్టూ ఉన్న అపరిశుభ్రమైన వాతావరణాన్ని వెంటనే తొలగించి ప్రజలకు మంచి నీటి సదుపాయం శుభ్రమైన వాతావరణం ద్వారా బోరు నీటి వసతి కల్పించాల్సిందిగా గ్రామస్తులు కోరారు.

## సొంత నిధులతో పునర్నిర్మిస్తా : ఈఓ చంద్రమౌళి

బోయకొండ(చౌడేపల్లి), మే 15 ప్రభాతవార్త



భక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ సమీపంలోని పరిపాలనా భవనంలో అగ్నిప్రమాదం జరిగి రూ.3లక్షల వరకు ఆస్తినష్టం వాటిళ్ళిన విషయం విదితమే. దీనిపై ఈఓ చంద్రమౌళి తీవ్రస్థాయిలో స్పందించారు. కార్యాలయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాదం తనను బాధించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సహజమే అయినప్పటికీ తాను బాధ్యత వహించి తన సొంత నిధు లతో మరమ్మతులు చేయించి కార్యాలయంలో పనులు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానని ఆయనఅన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు అగ్ని ప్రమాదం సంభ వించిన ఇలాంటి పరిస్థితుల్లో దేవస్థానం నిధులు కేటాయించి చేతులుదుపు లుకొనే అధికారులను చూస్తుంటాము. అయితేఅమ్మవారి ఖజానాకు నష్టం వాటిల్ల కుండా సొంత నిధులు వెచ్చించి కార్యాలయంలో పనులు చేయిస్తున్న ఇఓ చంద్ర మౌళిని పలువురు కొనియాడారు.

## టిడిపి కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి

పలమనేరు,మే 15,ప్రభాతవార్త:



బైరెడ్డిపల్లె మండలంలో ఈనెల 13న వైకాపా నాయకుల దాడిలో గాయ పడిన టిడిపికార్యకర్తలను మాజీ మంత్రి అమరనాథరెడ్డి పరామర్శిం చారు. ఈనెల 13న మండలంలోని బాపలనత్తంలోని నెల్లిపట్ల పోలింగ్ కేంద్ర వద్ద వైకాపా,టిడిపి నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలింగ్ అనంతరం వైకాపా నాయకు లు గ్రామ సమీపంలో టిడిపి నాయకులపై రాళ్లతో దాడి చేశారు.ఈ దాడిలో బాపలనత్తం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కేశవులు తీవ్రంగా గాయపడడంతో తిరుపతి రుయాకు తరలించారు.ఈ మేరకు మాజీ మంత్రి ఆయనను పరామర్శించారు.

## కిషోరబాలికలు,గర్భవతుల ఆరోగ్యం ముఖ్యం

–జిల్లా ప్రజారోగ్యనిర్ధారణ కమిటీ

పుంగనూరు,మే 15 ప్రభాతవార్త



సమాజంలో కిషోరబాలికలు,గర్భవతుల ఆరోగ్యం పట్ల ఎప్పటికపుడు సమర్థవంతమైన పరీక్షలు నిర్వహించాలని, వారి ఆరోగ్య పరిరక్షణలో సిబ్బంది అత్యంత జాగురూకతగా వ్యవహరించాలని జిల్లా ప్రజారోగ్యనిర్ధారణ కమిటీ వైద్యులు హార్షవర్ధన్, రావెమ్మావాన్‌లు సూచించారు. బుధవారం మండలంలోనిసింగిరిగుంట, పట్టణంలోని అర్బన్ ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాలలో వారు సిబ్బందితో సమావేశమయ్యారు. బడితో పాటూ బడి బయట కిషోరబాలికల రక్త పరీక్షలు నిర్వహించి,వారికి ఐరన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. దీంతో పాటు గర్భవతుల నెల నెల పరీక్షలు,వాటి వివరాలను నివేదికలు పంపి,వారికి ఇవ్వాల్సిన తగిన ఆరోగ్యసంరక్షణా విధానాలపై వైద్యాధికారులతో సంప్రతించడం ఎంతో ముఖ్యమన్నారు. ఈనివేదికలను ఎప్పటికపుడు అందచేయాలన్నారు.ప్రతి ఆరోగ్యకార్యకర్త పరిధిలోని కిషోరబాలి కలు,గర్భవతుల ఆరోగ్య పరిస్థితులు సమీక్ష నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గణాంకాధికారి జార్జి, మాస్‌మీడియా గుణశేఖర్,వైద్యఅధికారి సృజన, ఆరోగ్యకేంద్రాధికారిణిరంజిత, హరిప్రసాద్,దేవప్రసాద్,సరస్వతి, ఆహానంద, సూపర్‌వైజర్లు,ఏఎన్‌ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రిలాక్స్.. రిలాక్స్.. రిలాక్స్

కుప్పం, మే 15 ప్రభాతవార్త

దాదాపు నెలన్నర రోజులపాటు మండుతున్న ఎండల్లో చెమటోడ్చిన వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు రిలాక్స్ అవుతున్నారు. ఈసారి శాసన సభ ఎన్నికలను ఆయా పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారాల హోరును గ్రామాల్లో నేతలు, కార్యకర్తలు కొనసాగించారు. ఉదయం, రాత్రి తేడా లేకుండా ఓట్ల అభ్యర్థనలో మునిగిపోయారు. అయితే ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ద్వితీయస్థాయి నేతలు, కార్యకర్తలు ప్రస్తుతం సేద తీరుతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేందుకు ఇంకా ఇరవై రోజులుదాకా సమయం ఉండడంతో వివిధ పార్టీ నేతలు విహార యాత్రలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో అధికార యంత్రాంగం సైతం ఊపిరి పీల్చుకుంది. ఇకపై అధికారులు పాలనా పరమైన అంశాలపైనే దృష్టి సారించనున్నారు. కాగా ఎన్నికలు ముగిసిన అనంతరం ఓటరన్న మాత్రం తన రోజువారి కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారు.

## కుప్పం నియోజకవర్గంలో అత్యధికంగా గుడుపల్లెలో 92.41శాతం !!

- అత్యల్పంగా కుప్పం మున్సిపాలిటీలో 83.60శాతం ఓట్లు

కుప్పం, మే 15 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలైన ఓట్ల పరంగా గుడుపల్లె మండలం మొదటి స్థానంలో నిలిచింది. నియోజకవర్గంలో మొత్తం 243 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 2,25,775మంది ఉండగా 2,02920 ఓట్లు పోలైన విషయం విదితమే. గుడుపల్లెమండలంలో మొత్తం 35458మంది ఓటర్లకు గాను 32766మంది తమ ఓటు హక్కును 92.41శాతం మేర ఓట్లను వేశారు. ఇక శాంతిపురం మండలంలో మొత్తం 47875మంది ఓట్లకు గాను 43759మంది 91.40శాతం మేర ఓట్లు వేశారు. కుప్పం రూరల్ మండలంలో 57484ఓట్లకు గాను 52360మంది 91.09శాతం మేర ఓట్లు వేశారు. రామకుప్పం మండలంలో 45935మంది ఓటర్లకు గాను 41410మంది 90.15శాతం మేర ఓట్లు వేయగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 39023 ఓట్లకు గాను 32625ఓట్లు 83.60శాతం మేర పోలయ్యాయి. ఇక ట్రాన్స్‌జెండర్లు 18మందికి గాను 6మంది 33.33శాతం మేర ఓట్లు వేశారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పులివర్తి నాని పై దాడి శోచనీయి : కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి టౌన్, మే 15, ప్రభాతవార్త



చంద్రగిరి తెలుగుదేశం అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి నాయకులు దాడి చేయడం దారుణమని టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపిని ప్రజలు ఓడిస్తున్నా వారిలో మార్పు రాలేదని తెలిపారు. నానిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వర రావు, రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## 144 సెక్షన్ అతిక్రమిస్తే చర్యలు

గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి

గూడూరు, మే 15, ప్రభాతవార్త



గూడూరు సబ్ డివిజన్‌లో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరైనా నిరసనలు ర్యాలీలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్పి సూర్యనారా యణ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ని గడియార స్తంభం వద్ద విలేకరుల తో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముగిసినా 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. ఎక్కడైనా సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలంటే పోలీస్ అనుమతి తీసుకోవాలన్నారు. చిల్లకూరులో ఎన్నికల రోజు జరిగిన ఘర్షణపై ఇప్పటికే విచారణ చేస్తున్నామని ఘర్షణ కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సిఐలు పాపారావు, రవికిరణ్, ఎస్ఐ శ్రీహరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఆర్ జెసిలో శ్రీ శివాని విద్యార్థుల ప్రతిభ

గూడూరు, మే 15, ప్రభాతవార్త



ఏపిఆర్‌జేసి ఎంట్రన్స్ ఫలితాల్లో శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్‌లు విద్యార్థులను అభినందించారు. మహీన్ రాష్ట్ర స్థాయిలో 213వ ర్యాంక్, తనూష్ రాష్ట్ర స్థాయిలో 364వ ర్యాంక్ 528వ ర్యాంక్ సింధు -583వ ర్యాంక్ సుజిత్ - 2147వ ర్యాంక్ ప్రియ - 2527వ ర్యాంక్ కుశల్ వర్ధన్ - 2945వ ర్యాంక్ సాధించారు. వెయ్యి లోపు 4 స్టేట్‌ర్యాంక్‌లు సాధించారు.ఈ కార్యక్రమంలో కమలాకర్ శ్రీహరి శివాని స్టడీ సర్కిల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం

కోట, మే 15 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లో రోజురోజుకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. రోడ్డు పక్కనే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడంతో రోడ్డుపై వెళ్లే వాహనా లకు ఇబ్బంది కలుగుతోంది. దీంతో గంటల తరబడి రోడ్డుపైన ట్రాఫిక్‌కు అంత రాయం కలుగుతోంది. మరోవైపు ఆటోలుఇష్టారాజ్యంగా రోడ్డుపై నిలిపేయడంతో రాకపోకలు సాగించే వాహనాలకు ఇబ్బంది కలుగుతోంది. గతంలో విద్యానగర్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించే వారు. గత వారంరోజులుగా విద్యానగర్‌లో పోలీసులు కనిపించడం లేదు. ఇకనైనా పోలీసు అధికారులు జోక్యం చేసుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# డబ్బు ప్రభావం. ఓటింగ్ శాతంపై విశ్లేషణ

కోట,మే 15 ప్రభాతవార్త

పోలింగ్ ప్రక్రియ ముగిసింది. నియోజవర్గాల వారీగా నమోదైన పోలింగ్ శాతాలు తేలాయి. ఎవరికి విజయావకాశాలు ఉన్నాయనే లెక్కల్లో పార్టీల అభ్యర్థులు మునిగిపోయారు.ఫలితం తేలడానికి ఇంకా 19 రోజుల వ్యవధి ఉండటంతో.. ఎక్కడికక్కడ లెక్కలు వేసుకునే పనిలో నాయకులు నిమగ్నమవగా మరో వైపు గెలుపు ఎవరి సొంతమవుతుందనే దానిపై విశ్లేషణలు జోరుందుకున్నాయి. పోలింగ్ సమయంలో ఏజెంట్లుగా.. వివిధ అంశాల్లో సహ కారం అందించిన నాయకులు,కార్యక్తలను కలిసి కృతజ్ఞతలు చెబుతునే.. ఆయా ప్రాంతాల్లో ఏవిధంగా పోలింగ్ జరిగింది. వాటిల్లో తమకు ఎన్ని ఓట్లు పడ్డాయి. ప్రత్యర్ధులకు ఎన్ని ఓట్లు పడ్డాయనే దానిపై లెక్కలు వేసుకుంటున్నారు.తక్కువ అధిక్యంతో అయినా గెలుస్తామని ఎవరికి వారు ధీమాలో ఉన్నారు. గతం కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరగడంతో , అది ఎవరికి లాభం అన్న దానిపైనా లెక్కలు వేసుకుంటున్నారు. 2014లో వైకాపా విజయం సాధించగా 2019 లో కూడా వైకాపా విజయం సాధించిందిని మూడో సారి కూడా తమదే విజయం అని వైకాపా నాయకులు పేర్కొంటున్నారు. అయితే ఓటింగ్ శాతం పెరగడంతో అది ప్రభుత్వ వ్యతిరేకఓటు అయినందున గూడూరులో తమదే గెలుపుని తెదేపా నాయకులు విశ్లేషణ చేస్తున్నారు.గతం కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరడంతో ..ఓటు ఇచ్చిన లెక్క తుది నిర్ణయం అది వెలవడే వరకు వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది. గూడూరు నియోజవర్గంలో మొ్తం 78.89 శాతం పోలింగ్ నమోదనట్లు రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ ఇప్పటికి ప్రకటించారు.గూడూరు నియోజకవ్గంలో మొత్తం ఓటర్లు 2,45,205 మందిఉండగా 1,93, 458 ఓటు హక్కును వినియోగించు కున్నారు. 95,436 మంది పురుషులు ఓటు హక్కు వేయగా మహిళలు 98,016 ఓట్లు వేశారు.కోట మండలంలో 33,818 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.80శాతం నమోదయింది.

**మహిళలు, యువత జోరు...**

ఈసారి ఓటరు చైతన్యం స్పష్ట కనిపిచింది. యువత పెద్ద ఎత్తున ఓటే సేందుకు పోలింగ్ కేంద్రాలు వద్దబారులు తీరారు.గంటల తరబడి నిల్చోని..ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళలు కూడా అధికంగా ఓట్లు వేశారు. దీంతో రెండు పార్టీలూ ఉత్కంఠంగాఉన్నాయి. మెజారిటి యువత, మహిళలు ఎటు వైపు తీర్పు ఇచ్చారన్న విషయంపై ప్రధానంగా చర్చనడుస్తోంది. ఓటరు నాడి ఈసారి పట్టుకోవడానికి నాయకులు నానా తంటలు పడుతున్నారు. ఎవరికిఓటు వేసేరని అడిగితే మనకే కదా అంటూ ఇద్దరికి ఓటరు సమాధానం ఇస్తున్నారు.

దీంతో డబ్బు ప్రభావం పని చేస్తుందా అనే విషయంపై కూడా మరో పక్కచర్చి నడుస్తుంది. మండలంలోని అధికార పార్టీ ఇచ్చిన నగదును కొంత మంది పూర్తి స్థాయిలో పంపిణీచేయలేదని చర్చకూడా నడస్తోంది.ఎన్నికల ఫలితాల అనంతరం ఎక్కడ డబ్బు పంపిణీ కాలేదు అనే ది తెలుతుందని చర్చ కూడా గ్రామాల్లో నడుస్తుంది.

## జూన్ 4 వరకు 144 సెక్షన్ అమలు

కోట, మే 15 ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ నేపథ్యంలో జూన్ 4వ తేదీ వరకు కోట మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని కోట ఎస్ఐ పి.నాగబాబు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సభలు,సమావేశాలు, ధర్నాలు, ర్యాలీలు నిషేధించినట్లు తెలి పారు. ఎవరైనా కలెక్టర్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో రచ్చబండపై కూర్చోవడం, గుంపులుగా ఉండటం, చర్చించుకోవడం వంటివి చేయకూడదన్నారు.

## 45 కుటుంబాలకు ఫల సరుకులు, కూరగాయలు పంపిణీ

**వాకాడు, మే 15, ప్రభాతవార్త** వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థికంగా వెనుకబడిన 45 కుటుంబాలకు చిట్టమూరు రుక్మిణమ్మరామిరెడ్డి మధుకిరణ్ రెడ్డి దాతృత్వంతో ఒక లక్ష ఎనభై వేల రూపాయిల విలువ చేసే ఫలసరుకులు, కూరగాయలు, రొక్కంఅందజేసారు. ఈ కార్యక్రమంలో దీవి సీతారామాచార్యులు, దీవి శ్రీనివాసాచార్యులు, దీవి లక్ష్మీనరసింహాచార్యులు, విఖనసాచార్య స్వామి, తమిరిశ అనంతాచార్యులు, డాక్టర్ దీవిశ్రీనివాస్, డాక్టర్ నారాయణం వేణుగోపాల్, మేడూరి శ్రీనివాసమూర్తి, పరాశరం రామగోపాల్, తమిరశ హరిబాబు, దీవి జీవన్, రత్నాకరం, రామ మనోహర్, లావణ్య, పద్మజ, రూప తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు అందని ఓటర్ల నాడి



ప్రధాన పార్టీల గెలుపు ధీమా

వెంకటగిరి టౌన్, మే 15, ప్రభాతవార్త

ఓటర్ల తీర్పు పై ప్రధాన పార్టీల నాయకులలో అయోమయం నెలకొంది. ఓటర్ల నాడీ నాయకులకు అందడం లేదు. పైకి గెలుస్తామన్న ధీమా నాయకుల్లో ఉన్న లోలోపల తీర్పు ఏ విధంగా ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియో గించుకున్నారు. 80.87 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో లక్ష 96986 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఇందులో మహిళా ఓటర్లు 99 వేల 154 మంది ఓట్లు వేశారు. ఇందులో పురుషులు 97979 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఓట్లు వేయగా ప్రధాన పార్టీల వారు తమ గెలుపు ఏవిధంగా ఉంటుందని అంచనాలు వేస్తు న్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ 5500 ఓట్లతో విజయం సాధించారు. 2019వ సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆనం నారాయణ రెడ్డి 28 వేల ఓట్లతో విజయం సాధించారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధిస్తుందని నియోజకవర్గ ప్రజలు అంచనాలు వేస్తున్నారు. పోలింగ్ శాతం కూడా భారీగా పెరిగింది. ఓటర్ల తీర్పు ఎటు ఉంటుందని ప్రధాన పార్టీల వారు ఉత్కంఠతతో జూన్ నెల 4వ తేదీ తీర్పు ఎటు ఉంటుందని ఎదురుచూస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికలను తలపించేలా అసెంబ్లీ ఎన్నికలు

## - సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ నెలవల

నాయుడుపేట, మే 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు గ్రామ పంచాయతీ ఎన్నికలను తలపించే విధంగా అత్యధిక శాతం ఓటర్లు కసితో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌ఛార్జ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.బుధవారంనాయుడుపేటలోని నెలవల నివాసంలో ఆయన కుమార్తె, ఎన్‌డీఏ సూళ్లూరుపేట అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల పార్టీ నాయకులు నెలవలను కలిసి పంచాయతీల వారీగా పోలైన ఓట్లపై చర్చించారు. నెలవల మాట్లాడుతూ మా కుటుంబంపై నమ్మకం ఉంచి పార్టీపై విశ్వాసంతో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన భరోసాతో తన కుమార్తెకు ఓట్లు వేసిన ప్రతి ఓటరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రచారం ప్రారంభం నుంచి కడ వరకు కూటమి అభ్యర్థిగా తన కుమార్తెను ఆదరించి ప్రతి ఓటరును కలుసుకునేందుకు అవకాశం కల్పించిన ఆయా గ్రామ పంచాయతీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జరిగిన ఎన్నికలు అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని, ఐదేళ్ల పాటు విసిగిపోయిన



ప్రతి ఓటరు తమలో ఉన్న కసిని, పట్టుదలను ప్రభుత్వంపై ఓటు ద్వారా చూపించారని అన్నారు. గతంలో 2014, 2019 ఎన్నికల పోలింగ్ శాతంతో పోల్చుకుంటే ఈ సారి ఎన్నికలు జరిగిన తీరు ప్రత్యేకంగా ఉందన్నారు. 80 శాతానికి మించి ఓట్లు నమోదు కావడం ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు నిదర్శనమని తెలియజేశారు. కురుక్షేత్ర యుద్ధంలాంటి ఎన్నికల్లో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో వైసీపీ గూండాగిరి, దాడులకు పాల్పడటం అప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గాన్ని జిల్లా, రాష్ట్ర శాంతిభద్రతల నీడ కింద పరిపాలన సాగాలే తప్ప దాడులకు తెగబడటం తెలుగుదేశం కార్యకర్తలను టార్గెట్ చేయడం రాష్ట్రాన్ని రావణకాష్టం చేయడం సమంజసం కాదని ఖండించారు. పోలీసు యంత్రాంగం న్యాయం, అన్యాయం ఏదో తెలుసుకొని విధులునిర్వ హించాలే తప్ప ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయ కూడదన్నారు .త్వరలోనే రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, సుపరిపాలన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజాభివృద్ధి వంటివి జరగబోయే రోజులు సమీపించాయని అన్నారు. జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కోపోద్రిక్తతలకు గురికాకుండా సంయమనం పాటించి, ఘర్షణ వాతావరణానికి దూరంగా ఉండాలని సూచించారు. కూటమి అభ్యర్థి విజయశ్రీ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఉమ్మడి పార్టీల నాయకులు, ఓటర్లు తన గెలుపు దిశగా ఓట్లు వేయించిన ప్రతి ఒక్కరికీ, ఓట్లు వేసిన అందరికీ రుణపడి ఉంటానని తెలియజేశారు.

## ఘనంగా మధు జన్మదిన సంబరాలు

శ్రీకాళహస్తి,మే 15 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జన్మదిన వేడుకలను ఈ ఏడాది జిల్లాకు చెందిన నాయకుల మధ్య సంబరంగా జరుపుకున్నారు. తిరుపతిలోని రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిలో ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమాల్లో తిరుమల రెడ్డి, విరుపాక్ష జయచంద్రారెడ్డి, సత్యవేడు శాసనసభ అభ్యర్థి నూకతోటి రాజేష్ తదితరులు హాజరయ్యారు.

## బస్సు టైర్ పగిలింది : ట్రాఫిక్ ఆగింది.

శ్రీకాళహస్తి రూరల్,మే 15 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని చెర్లోపల్లి ఫ్లైఓవర్ నుంచి తొండమనాడు వరకు బుధవారం సాయంత్రం ట్రాఫిక్ ఆగింది. దాంతో ఓ వైపు యాత్రికులు, మరో వైపు ప్రయాణీకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అయితే ఓ బస్సు టైర్ రోడ్డు మధ్యలో పంక్చర్ కావటంతో రాకపోకలకు అంతరాయం కల్గింది. బృందమ్మ కాలనీ వద్ద నుంచి ర్యాంప్‌గా స్కిమ్స్ కళాశాల వరకు ఫ్లైఓవర్‌ను ఏర్పాటు చేసారు. దాంతో వంతెన పనులు పూర్తి కాకపోవటంతో సర్వీస్ రోడ్డు సుమారు రెండు కిలో మీటర్లు ఏర్పాటు చేసారు. దాంతో రోడ్డు మీద ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది.ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో రాకపోకలకు అంత రాయం కలుగుతుంది. నిత్యంఇక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నా పట్టించు కునే దిక్కులేదు. ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసుకొని పోలీసులు వెళ్ళేవరకు గంటలతరబడి ట్రాఫిక్ స్థంభించిపోతుంది.దాంతో ప్రయాణీకులు, యాత్రికులు తిప్పలు పడుతున్నారు.ఓ వైపు వేసవి ఎండలు దడ పుట్టిస్తుండగా ట్రాఫిక్ నిలిచిపోవటంతో ఎసి కార్లలో జనం కూడా హాహా కారాలు చేయక తప్పటం లేదు. మరి 6 వరసల రోడ్డు నిర్మాణం ఎప్పటికి పూర్తి అవుతుందో? ఈ ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అవుతాయో? వేచి చూడాలి.

## అన్నదానం

శ్రీకాళహస్తి,మే 15 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో వెలసిన అంబలిస్వామి ఆశ్రమంలోని సుబ్రమణ్యం స్వామిఆలయం వద్ద బుధవారం పాదచారులకు, సాధువులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక సేవలో ముందంజలో ఉంటూ కరోనా కష్టకాలంలో కూడా చుట్టుపక్కల కాలనీ వాసుల ఆకలి తీర్చిన ఆశ్రమ నిర్వాహకులు స్వయంభువు స్వామి సేవలతో జనాల్లో మరింత చేరువయ్యారు. ఇటీవల కాలంలో జన్మదిన సందర్భంగా కూడా పేదల ఆకలి తీర్చుటకు ఆశ్రమాన్ని వేదికగామలచుకుంటున్నారు. ఈనేపథ్యంలోబుధవారం రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గుమ్మడి దశరధాచ్చారి జన్మదిన సందర్భంగా స్వయం భువు స్వామికి సంబంధించిన సుబ్రమణ్యం స్వామి ఆశ్రమంలో వేలాది మందికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు. పేదలకు మొదట స్వయంభువు స్వామి సుబ్రమణ్యం స్వామికి పూజలు జరిపి నైవేద్యం సమర్పించిన తరువాత దశర ధాచారి పేదలకు స్వయంగా భోజనాలు వడ్డించారు.

## ఘనంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, మే 15 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి పుట్టినరోజు వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బొజ్జలబృందమ్మ సమక్షంలో కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా బొజ్జల బృందమ్మ దశరధాచారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జంగాలపల్లి తులసిరాం, చెలికంపాపిరెడ్డి, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెటద్టి, రంగినేని చెంచయ్యానాయుడు, మునిరాజ నాయుడు, రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు మిన్నల్‌రవి, కన్నావరం హరిబాబు, డివి.నారాయణ, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు, 18వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదితమోరే, బిసి సెల్ పట్టణ అధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి,సంజాకులమురళీ,గోగినేని సురేష్‌నాయుడు, ప్రకాష్‌నాయుడు, నెమళ్ళూరుసుబ్రమణ్యం,వజ్రంకిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్,తొట్టంబేడు మండల పార్టీ నాయకులు చింతగింజల సునీల్, భీమాల భాస్కర్, మణి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి దుర్గ, లక్ష్మిలు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంసన్నిధివీధిలో ఉన్న అంబలిస్వామి వద్ద సుబ్బయ్య ఆధ్వర్య ంలో సుమారు 200మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోట.చంద్రశేఖర్, శ్రీధర్ ఆచారి, శివాచారి, వెంకటేష్, గోపాల్, సుబ్రమణ్యం, మణికంఠ, వివేక్, కిరణ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివర్తినానికి నాయకులు పరామర్శ

.శ్రీకాళహస్తి, మే 15 ప్రభాతవార్త





చంద్రగిరి నియోజకవర్గ టిడిపి పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నానిని తెలుగుదేశం శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ అభ్యర్థి బొజ్జలసుధీర్‌రెడ్డి, సత్యవేడు ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీ వీనాయుడు పరామర్శించారు. వైసిపి నాయకులు దాడితో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న నానిని పరామర్శించి ధైర్యం చెప్పారు. యస్‌సివినాయుడుతో పాటు స్కిట్ మాజీ ఛైర్మన్ వంజవాకం గురుదశరధన్, తాళ్ళపాక దాము, కన్నయ్యానాయుడు, కొణతనేరి సర్పంచ్ బాలాజీనాయుడు, ఆలత్తూరు మాజీ సర్పంచ్ చెంచురామానాయుడు తదితరులు పరామర్శించారు.

## రెడ్డివారి గురవారెడ్డికి ఘనసత్కారం

శ్రీకాళహస్తి, మే 15 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన రెడ్డివారి గురవారెడ్డి ఇటీవల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడంపై వన్నెకులక్షత్రియ నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పలువురు శ్రీకాళహస్తి నియోజకర్గం వన్నెకులక్షత్రియ నాయకులు ఆయన్ను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచే స్తున్న రెడ్డివారిగురవారెడ్డికి పదవి దక్కడం సంతోషమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, పేటబాలాజీ,ఎంఎస్‌రెడ్డి,దొరైరాజురెడ్డి, నాగరాజు, మునిరెడ్డి, గుణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం

.శ్రీకాళహస్తి, మే 15 ప్రభాతవార్త



ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆర్టీసి బస్టాండు కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం పార్టీ నాయకుడు అమాన్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ ప ు ట్టి న ం ో జు న కేక్‌కట్‌చేయడంతో పాటు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రైల్వేబోర్డు సభ్యులు షేక్‌సిరాజ్‌బాషా, పార్టీ నాయకులు అమాన్, ఫఠాన్‌ఫరీద్ పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే చూస్తూ ఊరుకోం

### తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

తిరుపతి హెల్త్, మే 15, ప్రభాతవార్త



చెవిరెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్స హిస్తే చూస్తూ ఊరుకోమని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈవీఎం భద్రత కేంద్రం వద్ద జరిగిన సంఘటన అత్యంత శోచనీయమని పులివర్తి నానిని హత్యచేయాలని పక్కా ప్లాన్‌తోనే వైసిపి నాయ కులు వ్యవహరించినట్లు ఉందని చంద్రగిరిలో తెలుగుదేశం గెలవడం తథ్యమని తెలుసుకొని రాష్ట్రంలో తేదేపా కూటమి అధికారంలోకి వస్తుందన్న అక్కసుతో తేదేపా అభ్యర్థి పులివర్తి నానిపై దాడి చేశారని ఇది అత్యంత దురదృష్టకరమని రాజకీయాల్లో గెలుపోటములు సహజమని గతంలో గెలిచిన చెవిరెడ్డికి అదిఅర్థం కావాలని ఏమిచేసినా గెలవాలి అనేపద్ధతితోనే పులివర్తి నానిని అంతమొందిం చాలని ఆలోచన మంచి పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి, చంద్రగిరి గంజాయి హబ్‌గా మారిందని యువతను వాళ్ళ రాజకీయాల స్వార్థం కోసం వాడుకుంటున్నారని మద్యానికి బానిసలు చేస్తున్నారని ఆ గంజాయి మత్తు లో ఏం చేస్తున్నామో కూడా అర్థం కాని పిరిస్థితిలో ఇలాంటివి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎస్పీ స్పందించాలని ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూసు కోవాలని టిడిపి నేతలకు భద్రత పెంచాలని ఆయన కోరారు.

– జర్నలిస్టులపై కరుణాకర్ రెడ్డి విమర్శలు అర్థరహితం

టిడిపి ఛైర్మన్‌కరుణాకర్ రెడ్డికి తన కొడుకు అభినయ్ రెడ్డి ఓటమి కళ్ళముందు కనిపిస్తుండడంతో ఆంధ్రజ్యోతిజర్నలిస్టులు ఉమామహేశ్వర రావు,నరేందర్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో యువత పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసుదేవ్, నియోజకవర్గ అధ్యక్షులుకరణంసందీప్,రఫీ,రంజిత్ నాయుడు, శ్రీరాంబాబి, సంతోష్ రాయల్, గోపి, శివ, నాగార్జున, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలపై దాడులు పట్టవా : టిడిపి

తిరుపతి హెల్త్, మే 15, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, తతిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లవమెంటరీ అధికార ప్రతినిధి ఉట్లసురేంద్ర నాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మావతి యూనివర్శిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి నానిపై వైసిపికి చెందిన కార్యకర్తలు చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి, వారి కుమా రుడు మోహిత్‌రెడ్డి ఆదేశాలతోనే అధ్యయనం చేశారన్నారు. వైసిపి ఓడిపో తుందన్న నిరాశతో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలపై రాష్ట్ర వ్యాప్తంగా దాడు లు చేస్తుంటే అధికారయంత్రాంగం పోలీసుయంత్రాంగం ఈసీచర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహించడం దారుణమని దీనిలో భాగంగా పులివర్తి నానిపై మారనాయుధాలతో దాడి చేయడం నానిని పథకం ప్రకారం అడ్డు తొలగించుకోవాలని లేకపోతే భాస్కర్ రెడ్డి కుటుంబానికి రాజకీయ భవిష్యత్తు ఉండదనే భయంతో భాస్కర్ రెడ్డి ప్రోద్భలంతోనే దాడి జరిగిందని దాడిలో పాల్గొన్న దోషులతో పాటు భాస్కర్‌రెడ్డి ఆయన తనయుడు మోహిత్ రెడ్డిని అరెస్టు చేసి విచారిస్తే నిజాలు అన్ని బయటకు వస్తాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇప్పటికైనా అధికారయంత్రాంగం పోలీసు యంత్రాంగం దోషులను వెంటనే గుర్తించి వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి స్ట్రాంగ్ రూములకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాని,పవన్ సాయి,సెల్వం, ఎస్‌విఎం శ్రీధర్, జగ్గా, ధనం జయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీలకు విరివిగా పనులు కల్పించాలి

ఏర్పేడు, మే15,ప్రభాతవార్త;



ఉపాధి హామీ కూలీలకు విరివిగా పనులు కల్పించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సి వి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మండలంలోని రావిళ్లవారికండ్రిగ, పెన్న గడం పంచాయతీలలో జరుగుతున్న పెర్క్యులేషన్ పాండ్, ఫారం పాండ్ పూడికతీత పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్ర మవుతున్నందు వలన ఉదయం 6గంటలకుపనులుమొదలుపెట్టి కొలతల ప్రకారం పని చేసి 10గంట లకు పని విడచి పెట్టాలన్నారు. పనుల వద్ద త్రాగు నీరు, నీడ, గ్రామంలోని ఏఎన్ఎం సహకారంతో ఓఆర్‌స్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టె వంటివి పనివద్ద ఏర్పాటుచేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం పాండ్లు త్రవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు పలు రకాల పండ్ల తోటలు, పూలతోటలు, మునగతోటలు ఉపాధి హామీపథకం ద్వారా చేపడితే సస్యరక్షణకు, అంతర పంటలపెంపకానికిసాగుఖర్చు, ఎరువుల ఖర్చులకుసంబంధించిమూడు సంవత్స రాల పాటు వారికి ఆర్థిక ప్రయోజనం చేకూరే విదంగా చర్యలు చేపట్టడంజరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధనపు కార్యక్రమాధికారి అవిలాల దేవరి, ఆర్పి చంద్రశేఖర్‌రాజు,పాంజాడబాలాజిరావు,ఎన్ చంద్రయ్య, పి యతిశంకర్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన నడవడికను పిల్లలకు నేర్పండి

ఏర్పేడు, మే15, ప్రభాతవార్త;



ప్రతి తల్లి తమ బిడ్డలకు విలువలతో కూడిన నడవడికను నేర్పించి సమాజానికి మేలు చేయాలని ప్రముఖసైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగంపల్లి వద్ద వెలసిన ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ గ్రామంలో ఎఫ్ ఎస్‌సి వారిఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని నిర్వహించా రు. ఈకార్యక్రమానికి ఏర్పేడు,శ్రీకాళహస్తి మండలాల నుంచి 80మంది మహి ళలు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ బి సుధా కర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిజీవితంలో కుటుంబంప్రాముఖ్యతను, వ్యక్తిత్వ వికా సంలో కుటుంబపాత్రను వివరించారు. అలాగే ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా, సామాజికంగా అన్ని విదాలుగాఅభివృద్ధి చెందాలి అంటే మహిళల యొక్క ప్రాధా న్యత చాలా కీలకమైనదని తెలిపారు. ప్రస్తుత సమాజ వ్యవస్థలో వచ్చిన ఆధునిక మార్పుల వలన కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అయినటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. కావున ప్రతిఒక్కరూ కుటుంబ వ్యవస్థను ఎప్పుడైతే పరిరక్షించు కుంటామో అప్పుడే మనకు పురోగతి ఉంటుందని పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని, మానసికపరిపక్వత,విలువలతో కూడిన నడవడికను రక్షించ డానికి అవకాశం ఉటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ ఎఫ్ ఎస్ సి లోకేషన్ ఇంచార్జ్‌సత్యనారాయణ, సిబ్బంది మునిరత్నం, జీనత్, అనిమేటర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నానికి ఆదిమూలం పరామర్శ

నారాయణవనం, మే 15 ప్రభాతవార్త :



చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే పులివర్తి నానిపై వైకాపా గుండాలు దాడీ చేసిన ఘనట అందరికి తెలిసిందే. దీంతో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న పులివర్తి నానిని సత్యవేడు టిడిపి అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం బుధవారంపరామరి ్శంచారు. ఆరోగ్యాన్ని జాగ్రత్త గాచూసుకోవాలనిసూచించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ స్తంభాన్ని డీకొన్న ఆటో - తప్పిన ప్రమాదం

వడమాలపేట, మే 15 ప్రభాతవార్త:



మండలంలోని కాయంపేట నుంచి వడమాలపేటకు 9 మంది ప్రయాణికు లతో వెళుతున్న ఆటో అదుపు తప్పి ఎస్టీ కాలనీ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. బుధవారం ఉదయంజరిగిన .

ఈ ప్రమాదంలో ఆటో, విద్యుత్ స్తంభం దెబ్బతిన్నాయి. ఆటోలో ఉన్న ప్రయాణికులకు చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు. ఆటో డ్రైవర్‌నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. విషయం తెలిసిన వెంటనే ఎలక్ట్రిసిటీ ఏఈ భాస్కర్‌రాజు స్పందించి సిబ్బందితో వెళ్లి విద్యుత్‌ను పునరుద్ధరించి మరమ్మతు పనులు చేపట్టారు.

# తిరుపతి డివిజన్

## కంచి గరుడ సేవకు ఏర్పాట్లు పూర్తి

నగరి, మే 15 ప్రభాతవార్త:



నగరి పట్టణం టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ కరియమాణిక్యస్వామి ఆలయంలో ఈ నెల 23న గురువారం ఉదయం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కరియమాణిక్యస్వామి వారి ఉత్సవ మూర్తులు బంగారు గరుడ వాహ నంపై తిరు మాడవీధుల్లో ఊరేగింపు వైభవంగా జరిపించుటకు టీటీడీ ఉన్నత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని స్థానిక ఆలయ సలహా సేవ సభ్యులు ఏర్పాటుపై వివరణ కోరగా భక్తుల కోసం సంతృప్తికరంగా కార్య నిర్వహణ అధికారి,ఉపకార్యనిర్వహణఅధికారి,ఏఈఓ సూపరింటెండెంట్, ఉన్నతాధికారుల, ప్రత్యేక పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ అధికారి తెలిపారు. సభ్యులుమాట్లాడుతూ పట్టణ దాతలసహకారంతో గోడపత్రికలు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్, వలంటరీ ఏర్పాట్లు చేస్తామని, వాహన మోత సిబ్బందికి, ఇతర టీటీడీ సిబ్బందికి స్థానిక భక్తుల సహకారం అందిస్తామని వారు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

వడమాలపేట, మే 15 ప్రభాతవార్త:



మండల పరిధిలోని శ్రీ బొమ్మరాజపురంలో పుత్తూరు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ వారు బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి వాసన్‌ఐ కేర్ ఆస్పత్రి వారి సహకారంతో 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా కంటి మందులు అందజేశారు. 25 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవునికి కన్ను ప్రధానమైనదని ఏ మాత్రం ఇబ్బంది కలిగిన డాక్టర్‌ని సంప్రదించాలని తెలియజేశారు.అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, వాకర్స్ ఇంటర్నే షనల్ కో-ఆర్డినేటర్ కోనేటి రవిరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 45 నిమిషాలు నడక 15 నిమిషాలు ఎక్సైజ్‌లు చేయడం వలన బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఆకు కూరలు, గుడ్లు, చేపలు, క్యారెట్ తీసుకోవడం వల్ల కంటి చూపు బాగుంటుందన్నారు. కార్యక్రమంలో డా. ప్రవీణ్, పీఆర్‌వో వెంకటేష్, టెక్నిషియన్లు కృష్ణ, శీను, వాకర్స్ అధ్యక్షులు బి.బాబు, కోశాధికారి లోకనాథనాయుడు, గ్రామ పెద్దలు వెంకటరామరాజు, వర్మరాజు, కృష్ణవేణమ్మ, పద్మావతమ్మ, హేమావతి, యుగంధర్‌రాజు, విజయలక్ష్మి, శ్రీనివా సులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రేణిగుంట, మే 15 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తిఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు రేణిగుంట మండలం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనేక ప్రాంతాల్లో వైసీపీనేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని అక్షయ క్షేత్రంలో రేణిగుంట సర్పంచ్ నాగేషం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ప్రత్యేక ప్రతిభావంతుల మధ్య వైభవంగా జరిపారు. మానసిక వికలాంగుని చేత కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అక్షయ క్షేత్రంలోని వారందరికి పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లు, బలవర్ధక సీతల పానీయాలు,పేస్టులు,బ్రష్‌లువితరణ చేశారు. సర్పంచ్ నాగేషం మాట్లా డుతూ అసలు సిసలైన ప్రజా సేవకునిగా ఎమ్మెల్యేని అభివర్ణించారు. ఆయన నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో రేణిగుంట పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్, కో-ఆప్షన్ సభ్యులు అసన్,వైస్‌ఎంపీపీసుజాత,వార్డు మెంబర్లు ఈశ్వరి, పోరకల రమణ, కృష్ణమూర్తి, సూరిబాబు, రాజేంద్ర, రామ్మోహన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన జపాన్ కాన్సుల్ జనరల్

### న స్థానిక జపాన్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం

సత్యవేడు, మే 15 ప్రభాతవార్త:



నూతనంగా నియమితులైన చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ తకాహాషి మునియో బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీసీనియర్ వైస్ ప్రెసిడెంట్(మా ర్కెటింగ్) ఆర్.శివశంకర్ ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతల గురించి సమగ్రమైన ప్రదర్శన ఇచ్చారు. అనంతరం శ్రీసిటీ లోని జపనీస్ పరిశ్రమలను సందర్శించి అక్కడ పారిశ్రామిక కార్యకలాపాలు పరిశీలించారు.

## సత్యవేడులో గంగజాతర చాటింపు

సత్యవేడు, మే 15 ప్రభాతవార్త:



భక్తితో కొలిచేవారికి కోరినన్ని వరాలు ఇచ్చే దేవతగా బాసిల్లుతున్న సత్యవేడు గంగమ్మ, జాతర చాటింపుకార్యక్రమాలుబుధవారంఉదయంభక్తిశ్రద్ధలతో మొ దలైంది. చాటింపు భాగంగా గంగమిట్ట ప్రత్యేక కలిశాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. తప్పెట్లతో ప్రధాన వీధుల్లో చాటింపు వేశారు.

### అంబళ్లు...పొంగళ్లు

గ్రామ కులపెద్దలు బుధవారంఉదయంజాతర నిర్వహించడానికి తొలి చాటింపు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మహిళలు తమ ఇళ్ళలో తయారు చేసిన అంబళ్ళను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పాత్రల్లో తీసుకొచ్చి గంగమిట్ట వద్ద ఏర్పాటు చేసిన పాత్రలో పోసి గంగజాతర సవ్యంగా సాగేందుకు ప్రార్థించారు. అనంతరం గ్రామ పొలిమేరలో ఉన్న సత్యవేడు సదవాలమ్మ ఆలయం వద్ద పొంగళ్లు తయారు చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

### న రెండు రోజుల జాతర

సత్యవేడు గంగమ్మజాతర వేడుకలు ఈ నెల 29 నుంచి రెండు రోజుల పాటు వేడుకగా నిర్వహించేందుకు కుల పెద్దలు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి తొలి చాటింపు కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు.

## -ఆరణికి కంకణాల శుభాకాంక్షాలు

తిరుపతిక్రీడ,మే 15ప్రభాతవార్త:



తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన ఆరణి శ్రీనివాసులు రానున్న రోజుల్లో తిరుపతి ప్రజలకు సేవచేసేభాగ్యం కలుగుతుందని, గంగమ్మతల్లి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో మరింత ఆనందంగా గడపాలని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజినీకాంత్‌నాయుడు ఆకాంక్షించారు. ఆయన జన్మదినం సందర్భంగాబుధవారం ఆరణి శ్రీనివాసులును కంకణాల రజినీ కాంత్‌నాయుడు,గాలిపవన్, కమల్‌నాయుడు,జలపోతుచంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్ గౌడ్ కలసి పుష్పగుచ్చం, దుశ్శాలువతో శుభాకాంక్షలు తెలిపారు

## శతాధిక వృద్ధురాలు మృతి



విజయపురం, మే 15 ప్రభాతవార్త:

విజయపురంలో శతాక వృద్ధురాలు ఆర్.వెంకటమ్మ(111) బుధవారం మృతి చెందింది. ఆమె మృతి చెందే వరకు తన పనులను తానే చేసుకుంటూ జీవనం సాగించారు. మృతురాలు కుమార్తెకు 85 సంవత్సరాలు కావడం విశేషం. ఆమె 2024లోనిర్వహించినసాధారణఎన్నికల్లోఓటుహక్కును వినియో గించుకున్నారు.

## ఆలపాకం కండ్రిగ-జీఎం పురం రోడ్డును మరమ్మతు చర్యలు చేపట్టండి

విజయపురం, మే 15 ప్రభాతవార్త:



మండలంలోని ఆలపాకం కండ్రిగ-జీఎం పురం రోడ్డును మరమ్మతు చర్యలు చేపట్టాలని గ్రామస్థులుకోరుతున్నారు. రోడ్డు గుంతలమయం కావడంతో రోడ్డులో ద్విచక్రవాహనం నడపాలన్నా ఇబ్బందిగా ఉందని, సంవత్సరాల తరబడి ఉన్నా అధి కారులు మరమ్మతు చర్యలు నిర్వహించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

# కళ్యాణ వెంకన్న ఆలయంలో ఘనంగా కోయిల్ ఆల్వార్ తిరుమంజనం



కళ్యాణవేంకటేశ్వరుని ఆలయంలో ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు కోయిల ఆల్వార్ తిరుమంజనంలో పాల్గొన్న దృశ్యం

నారాయణవనం, మే 15 ప్రభాతవార్త : నారాయణవనంలో వెలసిన తితిదే ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవలతో స్వామి, అమ్మవారిని మేల్కొల్పిన తర్వాత గర్భగుడిని శుద్ధి చేశారు. పసుపు,చందనం,గంధంవంటి సుగంధద్రవ్యాలతో శుద్ధి చేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. దీని వల్ల క్రిమి, కీటకాలు నాశనం అవుతుందన్నారు. సాయంత్రం 3గంటలకు స్వామి,అమ్మవారిని పుష్పాలతో అలంకరించారు. ఈనెల 21నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుంది. ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ ధర్యయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ భరత్, కైలాసం, అర్చకులు శ్రీధర్ భట్టా చార్య, శ్రీనివాస రాఘవ భట్టాచార్యలు, నరసింహ భట్టాచార్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడాళ్ళూ... మీకు.. జోహార్లు !!

## - ఓట్లతో పోటెత్తిన 'మగువ'లు.. నేతల కంటికి కునుకు కరువు !!



కుప్పం, మే 15 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా మహిళా లోకం 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటుతో పోటెత్తారు.ఈ ఎన్నికల్లో మహిళా మహరాణులు అత్యధికశాతం ఓటింగ్‌లో పాల్గొనడం విశేష ం.జిల్లాలో మొత్తం 7,93682 మహిళా ఓట్లకు గాను 6,875 19మంది ఓట్లు వేయడం జరిగింది. ఇక పురుషుల ఓట్లు జిల్లాలో 7,70154 ఉండగా 6,74454మంది మాత్రమే ఓట్లు వేశారు. జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల పరిధిలో అత్యధికంగా ఉన్న మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంలోనూ ముందుకు సాగి పోలైన ఓట్లలో అగ్రస్థానంలో నిలిచారు. ఇక జిల్లాలోనియోజకవర్గాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో ఉన్న మహిళా ఓట్లను, పోలైన ఓట్లను ఓ సారి పరిశీలిస్తే అటు అసెంబ్లీ, ఇటు పార్లమెంట్ స్థానాలకు పోలైనఓట్లలో మహిళా ఓటర్లదే ఆధిపత్యం. పుంగనూరు నియోజక వర్గంలో 1,21791మంది మహిళా ఓటర్లు ఉండగా 1,04717మంది తమ ఓటు హక్కువినియోగించుకున్నారు. ఈ నియోజకవర్గంలో పురుషుల ఓట్లు 1,17072 ఉండగా 1,02196ఓట్లు పోలయ్యాయి. నగరి నియోజకవర్గంలో 1,04029 మంది మహిళా ఓట్లకు గాను 90316 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ పురుషులు 98537మందికి గాను 86078మంది ఓటు వేశారు. జిడి నెల్లూరు (ఎస్సీ) నియోజకవర్గంలో మహిళాఓట్లు 1,03090 ఉండగా 90971ఓట్లు పోలయ్యాయి. ఈ నియోజకవర్గంలో పురుషుల ఓట్లు 1,01853 ఉండగా 90805మంది ఓట్లు వేశారు. చిత్తూరు నియోజకవర్గంలో 1,04101మంది మహిళా ఓట్లు ఉండగా 84278మంది ఓట్లు వేశారు. ఇక్కడ పురుషులు 98718మంది ఓటర్లుగా ఉండగా 80493మంది ఓట్లేశారు.పూతలపట్టు (ఎస్సీ)నియోజకవర్గంలో మహిళా ఓట్లు 1,12181 ఉండగా 97767 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ పురుషుల ఓట్లు 1,08811మందికిగాను95962మంది ఓట్లు వేశారు.పలమనేరు నియోజక వర్గంలో మహిళా ఓట్లు 1,35243 ఉండగా 1,17862మంది మహిళలు ఓట్లేశారు. ఇక్కడ పురుష ఓట్లు 1,32653మంది ఉండగా 1,17614మంది ఓట్లేశారు.కుప్పంనియోజకవర్గంలోమహిళా ఓట్లు 1,13247 ఉండగా 1,01608 మంది ఓట్లు వేశారు. ఇక్కడ పురుష ఓట్లు 1,12510ఉండగా 1,01306మంది ఓట్లేశారు. ఇక జిల్లాలో ట్రాన్స్‌జెండర్లు 75మంది ఉండగా వీరిలో 35మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక చిత్తూరు పార్లమెంట్ పరిధిలో సైతం 8,34000 మహిళా ఓట్లకు గాను 7,12401 ఓట్లు పోలయ్యాయి. ఇలా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లతో పోటెత్తిన మగువలు ఇప్పుడు ప్రధాన రాజకీయ పార్టీల నేతలకు కంటిపై కునుకు లేకుండా చేశారనడంలో సందేహం లేదు.మహిళలు తమ ఓట్లను తమకంటే తమకే వేశారని ప్రధాన రాజకీయ పార్టీలైన వైకాపా, తెదేపా నేతలు అంచనాలు వేస్తున్నారు. ఏది ఏమైనా మహిళా లోకం రాజకీయ నే'తలరాత'లను మార్చనున్నారు.

## స్విమ్స్ పరిశోధన విద్యార్థి సురేష్‌కు డాక్టరేట్



తిరుపతి హెల్త్, మే 15 ప్రభాతవార్త : స్విమ్స్ యూనివర్శిటీలో కార్డియో వ్యాస్కులర్ అండ్ థోరాసిక్ సర్జరీ విభాగం నందు పరిశోధనలు నిర్వహించిన విద్యార్థి యం.సురేష్ కుమార్‌కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఓ ప్రకటనలో తెలిపారు.

# పులివర్తి నానిపై హత్యాయత్నం దారుణం

## నిందితులపై కఠిన చర్యలకు సర్వత్రా డిమాండ్





చంద్రగిరి, మే 15 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి రౌడీమూకల హత్యాయత్నం అత్యంత దారుణమని టిడిపి నాయకులు ముక్త కంఠంతో ఖండించారు. శ్రీపద్మావతీ మహిళా యూనివర్శిటీలో ఈవియంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు వెళుతుండగా ఆర్‌సి పురం జడ్పీటిసి భర్త భానుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి రౌడీమూకలు అత్యంత పాశవికంగా భౌతిక దాడులతో పులివర్తి నానిని హతమార్చడానికి చేసిన దుశ్చర్యలను సామా జిక మాధ్యమాలలో వీక్షించిన ప్రజలు దుర్మార్గమంటూ ఖండిస్తున్నారు.

**-పారిశ్రామిక వేత్త, టిడిపి నాయకుడు ఏ.వి.రమణమూర్తి**

ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని అయితే పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని భావిస్తుండగా వైసిపి చేసిన దుర్మార్గపు చర్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూచివారిపల్లిలో వైసిపి గంజాయి మూకలు గ్రామ స్తులపై జరిపిన పాశవిక దాడులను మరువక ముందే తిరుపతి టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య. నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

**-టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ**

పోలింగ్ రోజు రాత్రి కొటాల గ్రామంలో ఎక్కడెక్కడి నుండో వచ్చిన వైసిపికి చెందిన పలువురు యువకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. కూచివారిపల్లి గ్రామస్తులపై మూకుమ్మడి దాడులతో క్రూరంగా వ్యవహరించిన ఘటన మరువక ముందే ఏకంగా టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని హత్యకు పాల్పడటం వైసిపి ఆటవిక పాలనకు నిదర్శనం. నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.





**-టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు**

టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని విజయం పట్ల తీవ్ర భయాందో ళనకు గురైన వైసిపి మూకలు తమ విచక్షణ కోల్పోయి పాశవిక దాడులకు తెగబడు తున్నారు. మొన్న కూచివారిపల్లిలో, నిన్న తిరుపతిలో వైసిపి దుర్మార్గాలను గమనిస్తే ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని ప్రాణాలు తీయడానికి పథకం వేశారంటే ఏ స్థాయిలో బరితెగిస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. ఇటువంటి క్రూరులను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలి.

**-టిడిపి నాయకుడు ముడిపల్లి సురేష్ రెడ్డి**

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని ఘన విజయం సాధించనున్నట్లు పోలింగ్ సరళిని తెలుసుకున్న వైసిపి మూకలు చేస్తున్న దుశ్చర్యలను సమా జంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలి. ఆయన గెలుపును జీర్ణించుకోలేని వైసిపి రౌడీలు తిరుపతిలో పులివర్తి నానిని హత్య చేయాలనుకోవడం దారుణం. నింది తుల వివరాలు అందుబాటులో వున్నందున వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

## రామాలయ పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన



ఆలయ పునర్నిర్మాణం శ్లాబ్ పనులకు శ్రీకారం చుడుతున్న చైర్మెన్

శ్రీకాళహస్తి,మే 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న చిన్న ఆలయాల పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన అధికారులతో కలసి గాండ్ల వీధిలో జరుగుతున్న శ్రీరాముల వారి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించి శంకుస్థాపన చేసారు. ఇక్కడ రామాలయం అతి పురాతనమైనది.ఈ ఆలయాన్ని భక్తులకోరిక మేరకుపునర్నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి. బుధవారం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శ్లాబ్ పనులకు భూమి పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ రామాలయం పురా తనమైదని ఇది శిథిలావస్థకు చేరుకోవటంతో సంఘం నాయకులు,స్థానిక ప్రజలు కలసి కొత్త ఆలయంగా తీర్చి దిద్దుటకు నిర్ణయిం చారని ఇది వారిలోని ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనమన్నారు. పనులుపూర్తి చేసి మహాకుంభాభిషేకం జరిపించ డానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో గాండ్ల సంఘం అధ్యక్షుడు బి.ఎం. రాజేంద్రప్రసాద్, పాలమంగళం రవి, బి.గణేష్, పుత్తూరు సురేష్, బి.విజయశేఖర్, ఏ.చంద్రశేఖర్, బి.మునిలక్ష్మీ, బి.లక్ష్మీగీత, బి.దేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చిన్నకోటాయ్ ఉత్సవం

శ్రీకాళహస్తి,మే 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవంతో పాటు అమావాస్య రోజు గ్రామోత్సవం, పౌర్ణమిరోజు ఆలయంలోని కోటమండపం వద్ద ఊంజల్ సేవలను నిర్వహిస్తున్నారు. అలాగే వేసవికాలంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో 10 రోజుల పాటు పెద్ద కొటాయ్ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. మండుటెండవిలో వారం రోజులపాటు స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ఈ ఏడాది క్రోధి నామసంవత్సరం చిన్న కోటాయ్ ఉత్సవంను గురువారం నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు ఆలయాధికారి నాగేశ్వరరావువివరించారు.ప్రతిరోజూస్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి పగడ చెట్టు వద్ద విశేష అభిషేకాలఅనంతరం మూడు ప్రదక్షిణలు దీపారాధన చేసి హారతులందిస్తామని వివరించారు. 22వ తేది గ్రామోత్సవం నిర్వహిస్తామని వివరించారు.

## 19న జీ వార్షికోత్సవ వేడుక ప్రత్యేక కార్యక్రమం



తిరుపతిక్రీడ,మే 15ప్రభాతవార్త: తెలుగు బుల్లితెరపై ప్రేక్షకులకు వినోదం పంచుతూ అగ్రగామిగా నిలుస్తున్న జీ తెలుగు ఛానల్ విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.టెలివిజన్ చరిత్రలో నూతన ఒరవడి సృష్టిస్తూ విజయపథంలో సాగుతున్న జీ తెలుగు 19 వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారంకానుందని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు. తెలుగు ప్రేక్షకుల నుంచి అశేషఆదరణ పొందుతూ విజయపథాన కొనసాగుతున్న జీ తెలుగు వార్షికోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారు. జీ తెలుగులో ఆదివారం ప్రసారమవుంతదన్నారు.

## చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

శ్రీకాళహస్తి రూరల్,మే 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న చుట్టుపక్కల ఉన్న చిన్న ఆలయాల్లో ఉత్సవాల నిర్వహణలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన పట్టణానికి సమీపంలోని ఊరందూరు గ్రామంలో వెలసిన చెన్న కేశవ స్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.ఇక్కడి ఆలయ ప్రాధాన్యత గురించి జనార్ధన్‌శర్మ వివరించారు. పురాతన కాలం నుంచి ఈ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు చెన్న కేశవస్వామిని దర్శించుకొని పూజలు జరుపుతున్నారని తెలిపారు. ఇక్కడఏర్పాట్లును చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య ఈఓ ఎస్‌వి నాగేశ్వరరావుకు వివరించారు. ఉత్సవాలకు సంబంధించి ఈఓ సూచనలిస్తూ ఉత్సవాల్లో సమయ పాలన ఎంతో అవసరం అన్నారు. అలంకారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పదిరోజుల పాటు సమయ పాలనతో అభిషేకాలు ప్రసాదాలు భక్తులకు అందించాలని సూచించారు. ఈ పరిశీలనల్లో ఈఓ నాగేశ్వరరావుతో పాటు ఎఇఓ సతీష్‌మాలిక్ ఇంజనీరింగ్ విభాగం కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ను పరిశీలిస్తున్న ఇఓ

## విరగబూసిన 'మే' పుష్పం



శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ మహాశక్తి క్షేత్రం నందు విరగబూసిన మే పుష్పాలు

చిత్తూరురూరల్, మే 15 ప్రభాతవార్త: కాణిపాకం సమీపంలోని శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ మహాశక్తి క్షేత్రంలో చూపరులను అమితంగా ఆకర్షించే విధంగా అందంగా మే పుష్పాలు విరగబూసింది. జిల్లా స్పిరిచువల్ సొసైటీ అధ్యక్షుడు డా.బి.గోపాలక్రిష్ణమూర్తి మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా శక్తి క్షేత్రంలో ఒక పుష్పం మాత్రమే వికసించే మే పుష్పం ఈ సంవత్సరం విరగబూయడంతో పరిసర గ్రామస్తులు అందమైన మే పుష్పాలను చూడడం కోసం అధిక సంఖ్యలో వస్తున్నారని తెలిపారు.

## కబడ్డీ,వాలీబాల్ రంగాలలో ఉచిత శిక్షణ

**- విశ్రాంత డిఎస్పీ సుకుమార్**



పుంగనూరు,మే 15 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా యువకులకు కబడ్డీ, వాలీబాల్ రంగాలలో మెరికల్లా తీర్చిదిద్దడానికి త్వరలో పుంగనూరులో ఉచిత శిక్షణా కేంద్రలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పోలీస్ వాలీబాల్ మాజీ కోచ్, వాలీబాల్ జాతీయ ఆటగాడు,విశ్రాంత డిఎస్పీ కనుమకుంట సుకుమార్‌బాబు అన్నారు. బుధవారం ఆయన ఈమేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లపాటూ పరిపాలన చేసిన ప్రభుత్వ కాలంలో క్రీడలకు ప్రోత్సాహం కరవైందని, తమ గొప్పల కోసం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు ఎందుకూ కొరగాకుండా పోయాయన్నారు. ప్రగతిదాత వాలంటరీ సేవా సంస్థ అధ్వర్యంలో ముప్పై ఏళ్ళుగా అందచేస్తున్న ఉచిత పోలీస్ శిక్షణా శిబిరాలతో వందలాదిమందికి పోలీసు ఉద్యోగాలు లభించాయన్నారు. దీనికితోడు ప్రతి ఏటా నిర్వహిస్తున్న కబడ్డీ,వాలీబాల్ పోటీలు ఎందరికో స్ఫూర్తినిచ్చాయ న్నారు. ఇటీవల కాలంలో కూడా నియోజకవర్గం వ్యాప్తిగా క్రికెట్టు టోర్నమెంటు నిర్వహించి వందలాది జట్లకు స్ఫూర్తినింపామన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం త్వరలో కబడ్డీ, వాలీబాల్ శిక్షణా శిబిరాలు నిర్వహించి, వెంటనే జిల్లా వ్యాప్తంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా వాల్మీకులకు కూడా ప్రభుత్వం వద్దనుంచి వృత్తి సంబంధ ఉపకరణాలు, బ్యాంకుల వద్దనుంచి రుణాలు కల్పించేందుకు ఇప్పటినుంచే కారాయచరణ ప్రారంభిస్తున్నామని వివరించారు.

## ఇరు పార్టీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు

బంగారుపాళ్యం, మే 15 ప్రభాతవార్త: ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన ఘర్షణల్లో ఇరు పార్టీలకు చెందిన నాయ కులపై ఎస్సీ, ఎస్టీ అట్రసిటీ కేసులు నమోదు చేశామని బంగారుపాళ్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య తెలిపారు. సోమవారం జరిగిన సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం నలగాంపల్లిలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. వైఎస్‌ఆర్‌సిపికి చెందిన ఎల్.థామస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలుగుదేశం నాయకులు ఎన్‌పి జయప్రకాష్, ఎన్‌పి విక్రమ్, ఎన్‌పి నవీన్, ఎన్‌పి లోకేశ్వర్‌నాయుడు, బి.లోకేష్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదుచేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారికి చెందిన వాహనంపై రాళ్ళురువ్వి కులం పేరిట దూషించినట్లు థామస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే తెలుగుదేశంకు చెందిన విజయకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైఎస్ ఆర్‌సిపి నాయకులుప్రభునాయుడు, శంకర్ నాయుడులపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ చెప్పారు.విజయకుమార్, మరికొంతమందిని కులం పేరుతో దూషిస్తూ ఘర్షణకు పాల్పడ్డారని ఫిర్యాదులో పాల్గొన్నారు. ఈ మేరకు ఇరు పార్టీలకు చెందిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశామని సిఐ తెలిపారు. ఈ కేసులను డిఎస్పీ స్థాయి అధికారి విచారణ చేపడ్తారన్నారు.

## వేసవి సెలవులతో... కాణిపాకంలో భారీగా పెరిగిన రద్దీ



భక్తులతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయం

కాణిపాకం, మే 15 ప్రభాతవార్త: పాఠశాలలు, విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడంతో కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. గత కొద్ది రోజులుగా వేసవి సెలవులు రావడంతో పాటు సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో బుధవారం కాణిపాకం స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భకు_లు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే తీర్థజనం కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి.

# గంగమ్మ జాతరకు నగర పాలక సంస్థచే అన్ని ఏర్పాట్లు : కమిషనర్



సమావేశంలో మాట్లాడుతూ కమిషనర్ అధితి

తిరుపతి కార్పొరేషన్; మే 15, ప్రభాతవార్త : తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర జరుగు అన్ని రోజుల్లో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ తగు చర్యలు తీసుకుంటున్నామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధితి సింగ్ తెలిపారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధి పతులకు గంగమ్మ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్ల పై తగు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ నిర్వహణ కోసం ఆలయ పరిసర ప్రాంతాలు,చుట్టు పక్కల పారిశుద్ధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టాలని, బ్లీచింగ్ చల్లించాలని, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయించాలని, అదే విధంగా మెడికల్ క్యాంప్, అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ యువ అన్వేష్‌రెడ్డికి అదే విధంగా శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతిలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు త్రాగునీరు ఏర్పాట్లకు, చక్కటి నిర్వహణకు కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. లైటింగ్ విషయంలో ఆలయం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రీట్ లైట్లుఅన్నివెలిగేలా చూడాలని ఎలక్ట్రికల్ ఇంజనీర్లు సుబ్బరా మయ్య, నరేంద్రలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆలయం దగ్గర ముందు జాగ్రత్తల కోసం అగ్ని నిరోధక చర్యల కోసం ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ ఫైర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డిలకు తగు సూచనలు జారీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఇబ్బందులు కల్గించే ఆక్రమణలను శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యంలకు ఆదేశాలు జారీ చేసారు. అదే విధంగా జాతర ముగింపు రోజు 21వ తేది మంగళవారం ప్రత్యేక చర్యలు తీసుకొని అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని ఈ సందర్భంగా కమిషనర్ అధితి సింగ్ తెలిపారు. ఈసమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూప రింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు



శ్రీకాళహస్తి, మే 15 ప్రభాతవార్త : వేదిక్ అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో ప్రథమర్యాంకు సాధించి తనప్రతిభను చాటుకుంది. పట్టణంలోని కొండమిట్టలో నివాసం ఉంటున్న సి.భానుప్రియ, సి.మునికార్తీక్‌ల కుమార్తె సి.చంద్రిక నాయుడుపేటలో ఉన్న న్యూ రైజింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. ఇటీవల నిర్వహించిన వేదిక్ అబాకస్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.మేరీ షాలినీ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని చంద్రికకుసర్టిఫికెట్‌తో పాటు బంగారుపతకం పాఠశాల యాజమా న్యంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. చిన్నారి చంద్రిక తొలి నుంచి విద్యతో పాటు హిందీ ప్రచార పరీక్షల్లో కూడా తన సత్తా చాటింది.